

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

సోమవారం MONDAY
6.11.2023

www.ntnews.com
/ntdailyonline

NAMASTE TELANGANA




బర్త్‌డే బ్లాస్ట్
పుట్టినరోజు నాడు కోహ్లీ కమాల్
49 వన్డే సెంచరీ నమోదు
సచిన్ రికార్డు సమం
భారత్ ఎనిమిదో విజయం
> 12


హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12
సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 152 ‖ వెల (Price) రూ.6.50

నవమి

సోమవారం, సూర్యోదయం: 6-16, సూర్యాస్తమయం: 5-43. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి తెల్లవారుజామున 5-51 వరకు. నక్షత్రం: ఆశ్లేష పగలు 1-22. వర్జ్యం: రాత్రి 2-54 నుంచి తెల్లవారుజామున 4-12 వరకు. రాహుకాలం: ఉదయం 7-42 నుంచి ఉదయం 9-08 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-39 నుంచి పగలు 3-24 వరకు. అమృతకాలం: ఉదయం 11-35 నుంచి పగలు 1-32 వరకు. విశాఖ కార్తె రాత్రి 2-39.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD




ఖమ్మంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

# గులాముల పాలన కావాల్నా?
# గులాబీ పాలన కావాల్నా?

## కాంగ్రెస్, బీజేపీ ఎన్నడూ తెలంగాణ జెండా ఎత్తలే.. ఆలోచించి ఓటేస్తేనే అభివృద్ధి ముందుకు: కేసీఆర్

- 50 ఏండ్లలో కాంగ్రెస్ చేయలేనిది పదేండ్లలో చేసినం
- మంచిగున్న సింగరేణిని ఆగంబట్టించిందే కాంగ్రెస్
- అప్పులు కట్ట చేతగాక 49శాతం వాటా అప్పగించిండ్రు
- తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి తలరాతను మార్చినం
- 15 వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చినం
- 16,769 పోడు పట్టాలు ఇచ్చి, రైతుబంధు ఇస్తున్నం
- చిన్న ఉద్యోగులను కండ్లల్ల పెట్టుకొని చూసుకున్నం
- ఖమ్మం పట్టణం నందనోద్యానవనంగా మారింది
- ఖమ్మం, కొత్తగూడెం సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

*ఖమ్మం పట్టణాన్ని చూస్తుంటే గర్వంగా ఉన్నది. నందనోద్యానవనంగా కనిపిస్తున్నది. ఇదేమీ మంత్రమేస్తే కాలేదు. అభివృద్ధి చేస్తే అయ్యింది. రూ.100 కోట్ల నిధు లకుతోడు.. పువ్వాడ అజయ్ నిరంతరంగా కష్టపడితే సాధ్యమైంది. వాడవాడలా పువ్వాడ సామాన్యుడిలా కలియదిరిగిండు. ప్రభుత్వ విజన్, అజయ్ మిషన్ తోడ యితేనే ఈ పనులు జరిగినయ్. పువ్వాడ అజయ్‌ను గెలిపిస్తే పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటడు. తుమ్మలు, తుప్పలు తెచ్చుకుంటే మీకే ముళ్లుగా గుచ్చుకుంటయి. మరి ముళ్లు కావాల్నా? పువ్వాడ పూలు కావాల్నా? అనేది ఖమ్మం ప్రజలు తేల్చుకోవాలి.*

*-సీఎం కేసీఆర్*

హైదరాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): 'బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఎప్పుడన్నా తెలంగాణ జెండాను భుజానికి ఎత్తుకున్నారా? మనం ఎత్తుకున్నప్పుడల్లా కాల్చిచంపారు.. రాచి రంపాన పెట్టారు. ఇక కాంగ్రెస్ నాయకుల కథ సొంతంగా ఉండదు. ఢిల్లీలో స్విచ్ వేస్తే ఇక్కడ లైట్ వెలుగుతది. ఢిల్లీ గులాముల కింద ఉండి మనం కూడా గులాములమై దామా?' అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రశ్నించారు. రాబోయేదంతా కూడా ప్రాంతీయ పార్టీల యుగమేనని స్పష్టంచేశారు. ఎక్కడివాళ్లు అక్కడ ఉంటేనే ఆ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతారని, తమ ప్రాంత > 2వ పేజీలో



ప్రత్యేక ఇంటర్వ్యూ

# కేసీఆరే మనకు రక్ష
## ..ఇది తెలంగాణ ప్రజల దీక్ష

**2047 నాటికి తెలంగాణ ఎలా ఉండాలన్నదే మా విజన్**

**వచ్చే టర్మ్ నుంచి జాబ్ క్యాలెండర్ ఇది నా హామీ: మంత్రి కేటీఆర్**

- సీఎంను నిర్ణయించాల్సింది తెలంగాణ ప్రజలే.. ఢిల్లీ కాదు
- కేసీఆర్‌ను కట్టడి చేయటానికి బీజేపీ, కాంగ్రెస్ కుటిల ఎత్తులు
- ఇక్కడ భారీ మెజార్టీతో గెలిస్తే మహారాష్ట్ర, ఏపీలో ప్రభావం
- కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్.. కాళేశ్వరమే అందుకు సబూత్
- బీజేపీ యుద్ధరంగం నుంచి పరార్.. కాంగ్రెస్సే మా ప్రత్యర్థి
- కారు గుర్తుకే ఓట్లు గుద్దాలని ప్రజలెప్పుడో నిర్ణయించుకున్నరు
- ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నా.. కేసీఆర్‌పై ప్రజల ప్రేమే మిన్న
- కేసీఆర్ సార్వజనీన నేత.. కులాల చట్రంలో బంధించలేరు
- పేపర్ లీకేజీ దురదృష్టకరం.. భర్తీ చేసిన ఉద్యోగాలనూ చూడాలి
- ఈసారి మేం 88 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తున్నాం: మంత్రి కేటీఆర్

> 5

'మంచిగ చేసినం.. మళ్లీ మేమే గెలుస్తం' అని ధీమా వ్యక్తంచేశారు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను మూడోసారి గెలిపించాలని ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారని, రిస్క్ వద్దు.. కేసీఆరే ముద్దు అని వారు భావిస్తున్నారని తెలిపారు. కులాల పంచాయితీ.. మత చిచ్చు లేని స్వచ్ఛమైన పాలనను తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ సార్వజనీన నాయకుడని స్పష్టంచేశారు. కేసీఆర్ ఏకపక్ష గెలుపును అడ్డుకొనేందుకు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని విమర్శించారు. కేసీఆర్‌ను తెలంగాణకే పరిమితం చేయాలన్న కుత్సిత బుద్ధితోనే రాహుల్‌గాంధీ, నరేంద్రమోదీ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. విపక్షం ఎన్ని కుతంత్రాలు చేసినా బీఆర్‌ఎస్ ఈసారి 88 స్థానాల కన్నా అధికంగానే గెలుచుకోబోతున్నదని తేల్చి చెప్పారు. ప్రస్తుత ఎన్నికల తీరు, ప్రజల ఎజెండా, భవిష్యత్ ప్రణాళికలపై ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కేటీఆర్ సవివరంగా సమాధానమిచ్చారు.



తామూ తెలంగాణవాసులమంటూ పోస్టర్లను ప్రదర్శిస్తున్న హనుమంతరెడ్డి, రాఘవ్, నిరంజన్‌దేశాయ్ తదితరులు


# మేమూ తెలంగాణోళ్లమే

ఇక్కడి ప్రజలతో ఎప్పుడో మమేకమయ్యాం
పదేండ్లుగా ప్రశాంతంగా కలిసి ఉంటున్నాం
సీమాంధ్ర రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు
గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు హనుమంతరెడ్డి

ఖైరతాబాద్, నవంబర్ 5: తాము సెటిలర్స్ కాదని, పక్కా తెలంగాణవాసులమని గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి హనుమంతరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పంజాగుట్టలోని అసోసియేషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సీమాంధ్ర పేరుతో కొందరు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తుంటే, మరికొందరు మరిచిపోయిన అంశాలను మళ్లీ వెలుగులోకి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో తమకు ప్రత్యేకించి ఎలాంటి డిమాండ్లు లేవని, పొలిటికల్ > 3వ పేజీలో

# మూడోసారీ బీఆర్‌ఎస్సే

- తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే
- ఈసారి 70-76 సీట్లతో ఘన విజయం
- 27 సీట్లతో రెండోస్థానంలో కాంగ్రెస్ పార్టీ
- 5 సీట్లతో మూడోస్థానానికే బీజేపీ పరిమితం
- జీ న్యూస్-మ్యాట్రిజ్ ఒపీనియన్ పోల్‌లో వెల్లడి




హైదరాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్సే గెలువబోతున్నది. తెలంగాణలో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడబోతున్నది. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రముఖ సర్వేలన్నీ తేల్చి చెప్పగా.. తాజాగా, జాతీయ న్యూస్ చానల్ జీ న్యూస్-మెట్రిజ్‌తోపాటు జీ తెలుగు న్యూస్ వెబ్ చానల్ నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో సైతం మరోసారి వెల్లడైంది. రాష్ట్రంలోని మొత్తం 119 సీట్లకుగానూ బీఆర్‌ఎస్ పార్టీ 43 శాతం ఓట్లతో 70-76 సీట్లు కైవసం చేసుకొంటుందని తేలింది. సీఎంగా మళ్లీ కేసీఆర్‌కే పట్టం > 3వ పేజీలో



# అహో హైదరాబాద్!

భాగ్యనగరం జిగేల్.. బెంగళూరు బెంబేలు
విశ్వనగరమే లక్ష్యంగా పటిష్ఠ ప్రణాళిక
నిరంతర విద్యుత్తు.. పుష్కలంగా తాగునీరు
ట్రాఫిక్ చిక్కులు లేకుండా రోడ్ నెట్‌వర్క్
మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కార్యాచరణ
పక్కాగా అమలు.. మారిన నగర రూపురేఖలు

*సిలికాన్‌వ్యాలీగా పేరున్న బెంగళూరుకు ఇప్పుడు కొత్త బెంగ మొదలైంది. ఐటీ రంగంలో హైదరాబాద్ హైస్పీడ్‌తో దూసుకెళ్తుంటే.. కర్ణాటక రాజధాని అడుగులు మాత్రం తడబడుతున్నాయి. సరైన కరెంటు వ్యవస్థ లేకపోవడంతోపాటు ట్రాఫిక్ చిక్కులు వంటి వాటితో బెంగళూరు ప్రతిష్ఠ మసకబారుతుంటే.. పటిష్ఠ ప్రణాళిక, పకడ్బందీ కార్యాచరణతో భాగ్యనగరం విశ్వనగరంగా ఎదుగుతున్నది. నిరంతర విద్యుత్తు, రోడ్ నెట్‌వర్క్‌కు తోడు ప్రపంచశ్రేణి సంస్థలు తెలంగాణ వైపు చూస్తుండటమే ఇందుకు కారణం. ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రిగా కేటీఆర్ తీసుకున్న చొరవతో అంతర్జాతీయ కంపెనీలు వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయి.*

- పూర్తి కథనం.. జైత్రయాత్ర పేజీలో











# కాంగ్రెస్‌కు అభ్యర్థులు కావలెను

ఇప్పటికీ పెండింగ్‌లోనే 19 స్థానాలు
వలస నేతల కోసం ఎదురుచూపులు
వనపర్తి, చేవెళ్ల, బోథ్‌పై పునఃసమీక్ష
వారికి బీఫాం ఇవ్వొద్దని అధిష్ఠానం ఆదేశం
మరో 3-4 స్థానాల్లోనూ గందరగోళం

> 7

*నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనా.. కాంగ్రెస్‌లో అభ్యర్థుల ఎంపిక ఇంకా కొలిక్కిరాలేదు. ఇప్పటికీ 19 స్థానాలకు అభ్యర్థులనే ప్రకటించలేదు. సరైన నాయకుల్లేరని భావిస్తున్న కాంగ్రెస్.. ఇతర పార్టీల నుంచి వలస వచ్చే వారికోసం ఎదురు చూస్తున్నది. ప్రకటించిన వనపర్తి, చేవెళ్ల, బోథ్‌లకూ అభ్యర్థులను మార్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్టు సమాచారం.*

పోల్ ఏజెంట్ల నియామకం

# అభ్యర్థికే అధికారం

పోలింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లకు నో ఎంట్రీ
100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషిద్ధం: ఈసీ

> 4